

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 01 మార్చి 2025 పేజీలు : 04

# ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసే పార్టీ వైసిపినే

**- రాష్ట్ర ప్రజలకు అండగా ఉండేది కూటమి ప్రభుత్వమే - అందుకనుగుణంగానే బడ్జెట్ రూపకల్పన జరిగింది - ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ప్రజల్ని మధ్యలోనే డ్రాప్ అవుట్ చేసిన తమ స్వార్థం చూసుకునే పార్టీ వైసిపి మాత్రమేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 3 లక్షల 22 వేల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ ఈ బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల హామీలు అమలు దిశగా ఈ బడ్జెట్ ఉంటుందన్నారు. ఇన్ని రోజులు సూపర్ సిక్స్ ఎక్కడ అని విమర్శలు చేసిన వైసిపి నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయరంగానికి ప్రాధాన్యమిస్తూనే, పరిశ్రమలు ఇతర వాటికి బడ్జెట్‌లో నిధులు కేటాయించారని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ రాష్ట్రంలో చిన్న భిన్నమైందని, దీనిని సరిచేస్తూ రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ఉందని ఆయన వ్యాఖ్యానించారు. పేద, మధ్య తరగతి వర్గాల ఆకాంక్షకు అనుగుణంగా నిధులు కేటాయింపులు జరిగాయన్నారు. బిసి,ఎసీ్స, ఎస్టీ, మైనార్టీ, రైతులు, మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు అమ్మకు వందనంకు నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోప్రజలకు ఇచ్చిన హామీలు కూడా నెరవేర్చే దిశగా బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌తెలిపారు.

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

# రాష్ట్ర వార్షిక బడ్జెట్‌కు ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**-అంతకు ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కలిసి బడ్జెట్ పత్రాల అందజేత**

**-2025-26 సంవత్సరానికి రూ.3.22 లక్షల కోట్లతో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి**





బడ్జెట్ ప్రతులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అందిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, అసెంబ్లీలో బడ్జెట్‌ను ప్రవేశ పెడుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

2025-26 ఆర్థిక సంవత్సరానికి 3,22,359 కోట్ల రూపాయలతో రాష్ట్ర వార్షిక పూర్తి బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీ ప్రవేశ పెట్టారు. అంతకు ముందు ఆయన తన కార్యాయలంలో ఆర్థికశాఖ ఉన్నతాధికారులతో కలిసి బడ్జెట్ పత్రాలకు లక్ష్మీదేవికు పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలిసిన మంత్రి పయ్యావుల కేశవ్ ఆయనకు బడ్జెట్ పత్రాలను అందజేశారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఉదయం 10.08 గంటలకు బడ్జెట్ ప్రసంగం మోదలు పెట్టిన మంత్రి సూపర్ సిక్స్ సహా మేనిఫెస్టోలో హామీల అమలుకు బడ్జెట్‌లో పెట్టపీట వేశామని ప్రకటించారు. డ్రిప్ ఇరిగేషన్‌కు పెద్దపీట వేశామని 85వేల హెక్టార్లను డ్రిప్ ఇరిగేషన్ పరిధిలోని తెచ్చేందుకు అనుమతులు ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో 95.44 లక్షల ఇళ్లకు రక్షిత తాగునీరు అందించేలా, గ్రామాల్లో సిమెంటు రోడ్లు, తారు రోడ్లు, పశువుల పాకలు వంచి 30వేల పనులకు ఇప్పటికే మంజూరు చేసినట్లు బడ్జెట్ మంత్రి వెల్లడించారు. పోలవరం-బనకచర్ల నదుల అనుసంధాన ప్రాజెక్టుకు ప్రణాళికలు, 200 టీఎంసీల నీటిని రాయలసీమకు తరించేలా పనులు చేపట్టే ప్రణాళికలకు శ్రీకారం చుదుతున్నామని, ఇప్పటికే హంద్రీనీవా కాలువ వెడల్పు చేసే పనులు ప్రారంభమైనట్లు బడ్జెట్‌లో స్పష్టం చేశారు. బడ్జెట్ ప్రసంగంలో గత ప్రభుత్వంలో కొట్టుకుపోయిన వివిధ డ్యాంల అంశాలను ప్రస్తావించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పోలవరం ప్రాజెక్టునే కాదు, పల్లెల్లో పిల్ల కాలువలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. డ్యాంములు కొట్టుకుపోయినా కన్నెత్తి చూడని గత పాలకుడిని చూశామని.. పొరుగు రాష్ట్రంలో డ్యాం గేట్లు కొట్టుకుపోతే పరుగులు పెట్టించిన నేటి పాలకుడిని చూస్తున్నామని చెప్పిన మంత్రి 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో సూళ్లల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్సే కాదు చాలా రంగాల్లో డ్రాప్ అవుట్స్ జరిగాయన్నారు. బడ్జెట్ ప్రసంగంలో మంత్రి పయ్యావుల కేశవ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, స్పీకర్ అయ్యన్నపాత్రులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీయం పవన్‌కళ్యాణ్, పేర్లను ప్రస్తావించి ఆయా సందర్భాల్లో వారు మాట్లాడిన మాటలను, తీసుకొంటున్న చర్యలను తన ప్రసంగంలో ప్రస్తావించడం విశేషం.

# బడ్జెట్ లో సామాన్యుల సంక్షేమానికి పెద్ద పీట

## ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె





ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

**పుట్టపర్తి టౌన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా భావించి రూపొందించిన బడ్జెట్ సామాన్యులకు ఎంతో ఉపయోగమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆర్థిక మంత్రి పై ఆవుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై వారు మాట్లాడుతూ, ఇది ప్రజా రంజక బడ్జెట్ అని అభివర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డు తూ అభివృద్ధి సంక్షేమంతో పాటు సూపర్ సిక్స్ హామీల అమలకు రూపొ ందించిన బడ్జెట్ అన్నారు. రైతు సంక్షేమానికి వ్యవసాయానికి అధిక ప్రా ధాన్యత ఇచ్చారన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కు 6300 కోట్లు, తల్లికి వందనం కు 9407 కోట్లు బడ్జెట్లో కేటాయించడం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. సాగునీటి రంగానికి 11314 కోట్లు, పోలవ రానికి 6705 కోట్లు, ఎస్సీ, ఎస్టి, మైనార్టీల సంక్షేమానికి అవసరమైన నిధు లు కేటాయించారన్నారు. అమరావతి నిర్మాణానికి 4220 కోట్లు కేటాయి ంచారని ఎంటి ఆర్ పించను భరోసా కు రహదారుల నిర్మాణాలకు తగిన నిధులు కేటాయించారన్నారు. మహిళా సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమం కోసం తగిన నిధులు కేటాయిం చారన్నా రు. అతి పెద్ద తొలిసారి రాష్ట్ర బడ్జెట్ 3.22 లక్షల కోట్లతో రూపొ ందించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్థిక మంత్రి కేశవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు.

# ప్రజా ఆకాంక్షను ప్రతిభింబించని రాష్ట్ర బడ్జెట్

**- సూపర్‌సిక్స్ హామీలకు నిధులు ఏవీ - రాష్ట్ర బడ్జెట్‌పై ప్రతిపక్ష నేతల విమర్శలు**

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత ్వం అసెంబ్లీలోప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆకాంక్షను ప్రతిభింబించేలా లేదని పలువురు ప్రతిపక్ష పార్టీల నేతలు విమర్శించారు. సూపర్‌సిక్స్ హామీలు అధికారంలోకి వస్తూనే అమలు చేస్తామని ప్రజలను ఊరించినప్పటికీ బడ్జెట్‌లో అందుకు తగ్గ నిధులను విడుదల చేయలేదని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌పై వైసిపి, కాంగ్రెస్, సిపిఎం నేతలు తమ అభి ప్రాయాలను ప్రభాతవార్తతో పంచుకున్నారు.

## సూపర్‌సిక్స్‌కు నిధులేవీ..

**: మాజీ మంత్రి సాకే శైలజానాథ్**



అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని, ఇంటింటికీ వెళ్లి ఊరించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల్లో మొండి చేయి చూపిందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను బడ్జెట్‌లో నిరాశకు కూటమి నేతలు చేశారన్నారు. మహిళలకు పెద్ద పీట వేస్తామని చెప్పినప్పటికీ బడ్జెట్‌లో ఆ దిశగా కేటాయింపులు చేయలేదని ఆయన విమర్శించారు.

## దశ దిశ పస లేని రాష్ట్ర బడ్జెట్



**: కాంగ్రెస్ నేత దాదా గాంధీ**

రాష్ట్రప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దశ, దిశ, పస లేకుండా ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నేత దాదా గాంధీ అభిప్రాయ పడ్డారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనంఇస్తామని హామీ ఇచ్చి నేడు బడ్జెట్‌లో అరకొరగా కేటాయించి ఆ పథకానికి పంగనామం పెట్టారని ఆయన విమర్శించారు. అన్ని పథకాలకు అరకొరగానే నిధులు కేటాయించారని నిరుద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులను వంచించారన్నారు. అప్పులతోనే అమరావతి కట్టాలని చూడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు.

## అంకెల గారడి రాష్ట్ర బడ్జెట్

**: వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ అంకెల గారడిలా ఉందని, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. 2025-26 వార్షిక బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ.. సూపర్‌సిక్స్ హామీలు ఆర్భాటంగా ప్రకటించినప్పటికీ నిధుల విడుదలలో వాటి అమలుకు మొండిచేయి చూపారని విమర్శించారు. తల్లికి వందనం, అన్నదాతసుఖీభవ, ఆడబిడ్డ నిధి వంటి పథకాల అమలుకు కొన్నింటిలో అరకొరగా నిధులు విడుదలచేసి మరి కొన్నింటికి కంటితుడుపుగా బడ్జెట్‌లో కేటాయించారని విమర్శించారు. జగన్ కన్నా ఎక్కువగా సంక్షేమాన్ని అందిస్తామని చెప్పిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు నేడు బడ్జెట్‌లో ఆదిశగా కేటాయింపులు చేయలేదని విమర్శించారు.

## తాగునీటి వనరులకు నిధులు పెంచాలి



**: సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాంభూపాల్**

రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించ లేదని సిపిఎం జిల్లా కార్యవర్గగ సభ్యులు రాంభూపాల్ అభిప్రాయ పడ్డారు. గత ఏడాది కేటాయించిన నిధులలో అరకొరగా ఖర్చు చేశారన్నారు. జిల్లా అవసరాలకు తగ్గరీతిలో సాగునీటి వనరులకు నిధులు పెంచలేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి ప్రజలపై భారాలు వేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. రూ.లక్ష కోట్లు అదనంగా అప్పు తేవాలని నిర్ణయించడమే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలపై భారం మోపే చర్యలను మానుకొని ప్రజలకు మేలు చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆయన సూచించారు.

# నేటి నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 63 పరీక్షల కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ మొత్తం 48,690 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. అందులో మొదటి సంవత్సరం విద్యార్థులు 25,730 మంది, రెండవ సంవత్సరం విద్యా ర్థులు 22,960 మంది ఉన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలకు 63 మంది సీఎస్‌లు, 63 మంది డీవోలు, దాదాపు 900 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. పరీక్షల్లో ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా ఉండేందుకు మూడు ఫ్లయింగ్, ఐదు సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశారు. అలాగే పరీక్షల కేంద్రాలను డీఈసీ మెంబర్లు, కస్టోడియన్‌లు తనిఖీలు చేయనున్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షల కేంద్రాలకు చేరుకోవాలి. అలాగే అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేశారు. క్యూఆర్ కోడ్‌తో ప్రశ్నపత్రాలు వచ్చాయి. ఒక వేళ ప్రశ్నపత్రాలు లీకు అయితే అది ఎక్కడ నుంచి లీక్ అయ్యిందో అనే విషయం చాలా ఈజీగా తెలుసుకోనేలా అధికారులు గట్టి చర్యలు తీసుకున్నారు.

**పరీక్షల కేంద్రాల్లో వసతులు ఏర్పాటు :**

పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థుల కోసం కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, బెంచీలు,



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

మరుగుదొడ్లు, త్రాగునీరు తదితర వసతులు ఏర్పాటు చేశారు. అవసరం అయ్యే మందులతో మెడికల్ సిబ్బంది కూడా అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ :**

ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేసి గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించనున్నారు. అదే విధంగా కేంద్రాల చుట్టు ప్రక్కల పరీక్షలు జరిగే సమయంలో జిరాక్సు సెంటర్లను మూసివేసేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షణ:**

ప్రతి పరీక్ష కేంద్రానికి ఇంటర్ బోర్డు నుంచి కీప్యాడ్ మొబైల్, సిమ్‌కార్డు సరఫరా చేశారు. ఇప్పటికే ఆయా చీఫ్ సూపరింటెండెంట్లకు వాటిని అందజేశారు. ఈ మొబైల్ ద్వారానే బోర్డుకు విద్యార్థుల అటెండెన్స్, ఇతర సమాచారం ఎప్పటికప్పుడు చేరవేయాల్సి ఉంటుంది. ఇది తప్ప వ్యక్తిగత మొబైల్ ఫోన్లను కేంద్రంలోకి తీసుకెళ్లరాదు.ప్రతి కేంద్రంలోనూ సీసీ కెమెరాలు అమర్చారు. వీటిని జిల్లా, రాష్ట్ర బోర్డు కార్యాలయాలకు అనుసంధానం చేయడంతో లైవ్ స్ట్రీమింగ్‌లో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు.

**కంట్రోల్ రూం ఏర్పాటు :**

మార్చి 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులకు ఏమైనా సందేహాలు వస్తే ఆర్‌ఐవో కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. 08554-277626 నెంబర్‌ను అందుబాటులో ఉంచారు.

**ఏర్పాటు అన్ని పూర్తి చేశాము : ఆర్‌ఐఓ వెంకటరమణ నాయక్**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలను విజయవంతం చేసేలా చర్యలు తీసుకుంటున్నాము.

# మొబైల్ ఫోన్ల రికవరీలో 11 వేల మైలురాయి దాటిని అనంత పోలీసులు - జిల్లా ఎస్పి జగదీష్



రికవరీ అయిన సెల్‌ఫోన్లు చూపుతున్న జిల్లా ఎస్పి జగదీష్

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

అనంతపురం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో శుక్రవారం నిర్వహించిన రికవరీ మొబైల్ ఫోన్ల మేళాలో 2.95 కోట్ల విలువ చేసే 1183 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పి జగదీష్ బాధితులకు అందచేశారు. ఇప్పటి వరకు మొత్తం 11378 మొబైల్‌ఫోన్లు అనంతపురం జిల్లా వాసులకు-7512, శ్రీసత్యసాయి-1120, కర్నూల్-614, కడప-412, చిత్తూరు-97, గుంటూరు-87, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పుగోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమగోదా వరి-33, విజయ వాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-16, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్టణం-07, కర్ణాటక-427, తెలంగాణ-389, కేరళ-93, తమిళనాడు-73, మహారాష్ట్ర-60, పశ్చిమబెంగాల్-39, ఉత్తరప్రదేశ్-19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యానా-03, జమ్మూకాశ్మీర్-03, చత్తీస్‌ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, ఢిల్లీ-1, పంజాబ్-01 మొబైల్ ఫోన్లను 2022 జూన్ 26తేదీన జిల్లా పోలీసుశాఖలో చాట్ బాట్ సేవలు ప్రారంభించి చోరీకి గురైనా లేదా మిస్సింగ్ అయిన మొబైల్‌ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు శుక్రవారం అందచేశారు. రికవరీ చేసిన మొబైల్‌ఫోన్ల ధర 400 నుండి 1.41 లక్షల వరకు వున్నాయన్నారు. బిల్లు లేకుండా సెల్‌ఫోన్ అమ్ముతామంటూ నమ్మబలికిన వ్యక్తులు, సెల్‌ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, తదితర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసుస్టేషన్‌కు లేదా డయల్ 100/112కు సమాచారం ఇవ్వాలని ఎస్పి విజ్ఞప్తి చేశారు.




బాధితులకు సెల్‌ఫోన్ అందచేస్తున్న ఎస్పి

# ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**

**అనంతపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ భరోసా కింద మార్చి 1వతేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని విధాల సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నుండి ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద 1వన పెన్షన్ల పంపిణీకి సంబంధించిన సన్నద్ధతపై డిఆర్‌డిఏ, నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఒలు, ఎపిఎంలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,79,695 పెన్షన్లు వుండగా మొత్తం 123.86 కోట్ల రూపాయలు పంపిణీ చేయాల్సి వుందని ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పెన్షన్లు 1 నుండి 3వతేదీలోపు పంపిణీ చేయాలన్నారు. 1వతేదీ ఉదయం 7 గంటలకు పెన్షన్లు పంపిణీ ప్రారంభించాలని సంతృప్తికరంగా లబ్దిదారులు పెన్షన్లు తీసుకోవాలన్నారు. మొదటగా వృద్ధులకు అందించాలన్నారు. ఆసుపత్రిలో వున్నవారికి అంధుల పాఠశాలలో చదువు తున్న వారికి బంధువుల ఇళ్లల్లో వున్న వారికి ఉపాధి హామి పనులు చేస్తున్న వారికి పెన్షన్లు అందించాలంటే 300 మీటర్లు దాటాల్సి వస్తుందని, 300 మీటర్లు దాటి పెన్షన్లు ఇస్తే కారణాలు ఆన్‌లైన్ దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. పంచాయతీ సెక్రటరీలు, వార్డు అడ్మిన్ సెక్రటరీలు, వెల్ఫేర్ అసిస్టెంట్లు బ్యాంకుల నుండి డబ్బు డ్రా చేసి భద్రంగా వుంచాలని పెన్షన్ల పంపిణీకి అన్ని విధాలా సిద్ధం కావాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్‌డిఏ పిడి ఈశ్వరయ్య, ఎల్‌డిఎం నర్సింగరావు, నియోజకవర్గం, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఒలు, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

02ATP27_02ATP27.qxd 28-02-2025 PM 11:26 Page 1



## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు

**కంబదూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



సైన్స్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ

కంబదూరు మండలం నూతిమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి విజయ కుమారి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ అవార్డు గ్రహీత సర్ సీవీ రామన్ ప్రతిపాదించిన ఖిరామన్ ఎఫెక్ట్ ఖి ఆవిష్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకుంటామని తెలియజేశారు. ఎన్నో తెలియని విషయాలను పరిశోధన ద్వారా తెలుసుకోవడమే సైన్స్ అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ సర్ సివి రామన్ ని ఆదర్శంగా తీసుకొని శాస్త్రవేత్తలు అయ్యేందుకు ప్రయత్నించాలని కోరారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రాజెక్ట్స్ విధానాలను పరిశీలించి ఎంఈఓ హర్షం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ తయారు చేయడానికి సలహాలు సూచనలు అందించిన సైన్స్ టీచర్ నాగరాజు ను అభినందించారు. అనంతరం పాఠశాలలో క్విజ్, వ్యాసరచన పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా హక్కులపై అవగాహన సదస్సు (సివిల్ రైట్స్ డే)

**బ్రహ్మసముద్రం, ఫిబ్రవరి 28. ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఎరడికెర గ్రామము నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో ప్రజాహక్కులపై అవగాహన కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి ప్రసంగిస్తూ గ్రామాల యందు అస్పృశ్యత అంటరాని తనం దేవాలయం దు నిషేధం తదితర అంశాలపై ప్రజలకు అవగాహనకల్పించడం జరిగింది ప్రజలందరూ సమానమని దళిత వర్గాలపై దాడులు అరికట్టాలని అందరూ సోదరభావంతోమెలగాలని తహసీల్దార్ సుమతి సుచించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుమతి.సాంఘిక సంక్షేమ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు.అర్ ఐ నాగి రెడ్డి.వి ఆర్ ఓ మల్లికార్జున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇళ్లను క్రమబద్ధీకరించుకోండి

### కుందుర్పి తాసిల్దార్ శ్రీనివాసులు

**కుందుర్పి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

అనుమతులు లేకుండా అభ్యంతరంలేని ప్రభుత్వస్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న పేదలు వాటిని క్రమబద్ధీకరించుకోవచ్చని తహసిల్దార్ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఇటీవలే అనుమతులు లేని ప్రభుత్వస్థలాలు ఇల్లు నిర్మించుకున్న కట్టడాలను క్రమబద్ధీకరించుకోవడానికి జీవో నెంబర్ 30లో మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. 2019 ముందు అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారందరికీ క్రమబద్ధీకరిస్తామన్నారు. 150చదరపు అడుగులు ఇల్లు నిర్మించుకున్నట్లయితే ఉచితంగానే క్రమబద్ధీకరిస్తారు. 151 నుండి 300 చదరపు గజాలు ఉంటే స్థలం విలువలో 15శాంతం, 301 నుండి 450 చదరపు గజాలు ఉంటే స్థలం విలువలో 100 శాంతం చెల్లిస్తే క్రమబద్ధీకరిస్తామన్నారు. రెండు సంవత్సరాలు పూర్తి అయితే ఇళ్లపై యజమానికి పూర్తి హక్కులుంటాయి అని ఆయన ప్రకటనలు స్పష్టంగా తెలియజేశారు. లబ్ధిదారులు మహిళా అయి ఉండి దగ్గర్లోని మీ సేవా, సచివాలయంలో తమ వెంట ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, పాస్ ఫోటో, గృహం యొక్క ఫోటో మొదలగునవి తమ వెంట తీసుకెళ్లి ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## పాఠశాలకు మెటిరీయల్ పంపిణీ...



పాఠశాలకు మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం...

**గుమ్మఘట్ట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల పరిధిలోని నేత్రపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఇన్ఫినిటి ఫిన్ క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ మిషన్ ప్రమోటింగ్ ఎడ్యుకేషన్‌లో సంస్థ సిఈఓ, ఎండి ఫౌండర్ శ్రీకాంత్ రవల్కర్ ఆధ్వర్యంలో శుక్రవారం పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు ఇన్ఫినిటి ఫిన్‌క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ రాయదుర్గం బ్రాంచ్ వారు పెన్నులు, నోట్‌బుక్స్, స్టడిప్యాడులు, స్పెషల్ కిట్ రూ.1,50,000విలువ గల వస్తువులను పంపిణీ చేశారు. అలాగే పాఠశాల సిబ్బంది కొరకు కుర్చీలు, బీరువాలు కూడా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలో చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటిరియల్ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే మా వంతు సహాయంగా పాఠశాలకు బీరువాలు, కూర్చీలుకూడా అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ సేల్స్ మేనేజర్ చాంద్‌బాషా, ఏరియా మేనేజర్ కృష్ణ, బ్రాంచ్ మేనేజర్ బోయ అనిల్‌కుమార్, బోయ శ్రీనివాసులు, స్టాఫ్, స్కూల్ ఇన్‌చార్జ్ హెడ్ మాస్టర్ ఈశ్వరప్ప, టిచర్స్ రవికుమార్, ఉపాధ్యాయుల సిబ్బంది, గ్రామపెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు ఇన్ఫినిటి ఫిన్ క్రాఫ్ట్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యంకు మరియు సిబ్బందికి కృతజ్ఞతు తెలిపి హర్షం వ్యక్తం చేశారు.

## పశు వైద్య విద్యార్థుల స్టైఫండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పెంచాలి... ఏఐవైఎఫ్

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

ఫిబ్రవరి 3వ తేదీ నుండి శ్రీ వెంకటేశ్వర పశు వైద్య విద్యార్థుల తమ న్యాయమైన డిమాండ్ల సాధనకోసం తరగతులు బహిష్కరించి చేస్తున్న సమ్మెను విరమింప చేసేందుకు, వారిసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నాగరాజుకు ఏఐఎస్ఎఫ్ జిల్లాకోశాధికారి ఆంజినేయులుతో కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయ అనుబంధ కాలేజీలైన తిరుపతి, పొద్దుటూరు, గన్నవరం, గరివిడి విద్యార్థులు ఫిబ్రవరి 3వ తేదీ నుండి క్లాసులను బహిస్కరించి సమ్మెను నిర్వహిస్తూ రిలేదీక్షలు చేస్తున్నారన్నారు. వారి సమస్యలను తిరుపతిలో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కి తిరుపతిలోయూనివర్శిటి వైస్‌చాన్సలర్ దృష్టికి స్వయంగా కలిసి విన్నవించారన్నారు. ప్రభుత్వం సమ్మె చేస్తున్న విద్యార్తుల ప్రతినిధులను చర్చలకు ఇంతవరకు ఆహ్వానించ లేదని, విద్యార్థులు ఇంటర్న్ షిఫ్ చేసే సమయంలో వారికి ఇచ్చే స్టై ఫండ్ 2013 నుండి రూ.7వేల నుండి రూ.12వేలు మాత్రమే ఉందని, జనరల్ వైద్య విద్యను చదివే విద్యార్థులకు స్టైఫండ్ రూ.25వేల నుండి రూ.65వేలు ఉందని, దేశానికి వెన్నుముకలాంటి రైతులు పెంచే పశువులకు వచ్చే వ్యాధుల భారీనుండి కాపాడుతూ పశుసంపద అభివృద్ధికి తోడ్పడుతున్న భవిస్యత్తు పశువైద్యులపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంవీడనాడాలన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గం కోశాధికారి దినకర్, ఉపాద్యక్షులు రాజు, మునా,తరుణ్, మాధవ్, పుష్ప,ఏఐవైఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు కుమార్, ఏఐవైఎఫ్ నాయకులు గంగాధర్, వెంకీరామ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ పై అవగాహన పెంచుకోవాలి

**హిందూపురం టౌన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



సైన్స్ ఫెయిర్‌ను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త

ప్రతి ఒక్క విద్యార్థి సైన్స్ పై అవగాహన పెంచుకోవాలని ఇస్ ట్రాక్ ఇస్రో బెంగళూరుకు చెందిన శాస్త్రవేత్త ప్రకాష్, సిగ్గావి అన్నారు శుక్రవారం చిలమత్తూరు మండలం కిరికెరలో ఉన్న ఎల్‌ఆర్‌జి పబ్లిక్ పాఠశాల నందు జరిగిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ అనేది మన చుట్టూనే ఉంటుందని విజ్ఞానం గురించి వేదాలలో ముందుగానే చెప్పబడిందని క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా ఏదైనా నేర్చుకోవచ్చని విద్యార్థులకు తెలిపారు పాఠశాల ప్రిన్సిపల్ భారతీ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఒకే ప్రాముఖ్యత గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఏఓ సంజీవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలు,హక్కులపై అవగాహన సదస్సు

**డి.హిరేహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై గురుప్రసాద్ రెడ్డి

చట్టాలను, పౌరహక్కుల గురించి క్షుణ్ణంగా తెలుసుకున్నప్పుడే జీవన ప్రమాణంలో అన్ని రంగాలందు అభివృద్ధి చెందడం సాధ్యమవుతుందని ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పవర్ ఆకుల దినోత్సవంను పురస్కరించుకొని ఆయన డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని అంబెద్కర్ నగర్లో కమ్యూనిటీ భవనంలో తహసీల్దార్ మునివేలు, ఇతర అధికారులతోకలిసి అవగాహనసదస్సు నిర్వహించి చట్టాలు, పౌర హక్కులపై వివరించారు. ఈఅవగాహన సదస్సులో బాల్యవివాహాలవల్ల కలిగే అనర్థాలు తెలిపి బాల్య వివాహాల చట్టాలు, నమోదయ్యే కేసులు తదితర అంశాలను తెలియపరచారు. పౌరహక్కులను ఉల్లంఘించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడం అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు బాల బాలికలన్న వ్యత్యాసం చూపకుండా అందరికీ విద్యా నేర్పించాల్సిన అవసరం ఉందని మీపిల్లలను విధిగా పాఠశాలలకు పంపాలని ఆయన చెప్పారు. వమీ పిల్లలు ఉన్నత చదువులు అభ్యసించి అత్యున్నత స్థానాలను అధిరోహిస్తే అది దేశాభివృద్ధికి దోహదపడుతుందని మీ చిన్నారుల బంగారు భవష్యత్తుకు బాటలు వేయాలని ఆయన తెలిపారు. విద్యతోనే చట్టాలు, హక్కులను సులువుగా తెలుసుకుని తమ జీవితాలను చక్కగా మలుసుకుంటారని ఆ అవకాశం కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్న విషయం గుర్తుంచుకోవాలని తయన చెప్పారు.

## సరస్వతి విద్యామందిరంలో సైన్స్‌డే..

**రాయదుర్గం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



ప్రాజెక్టులను పరిశీలిస్తున్న దృశ్యం.

పట్టణంలోని సరస్వతి విద్యామందిరంలో శుక్రవారం పాఠశాల అధ్యక్షులు పొరాళ్ళ ధనార్జున, ప్రధాన ఆచార్యులు రాజేశ్వరి ఆధ్వర్యంలో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కేజీ నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాలైన ప్రాజెక్టులు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సైన్స్‌డేలో పాల్గొని విద్యార్థులు చేసిన ప్రాజెక్టులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి సోమా నీలకంఠ, తుకారం, సభ్యులు గిరిధర్, ఆచార్యులు చంద్రకళ, గంజె మహాదేవి, చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌విజిఎం కళాశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం..



సైన్స్‌డే కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**

ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ జయరామ రెడ్డి ఆదేశానుసారం విద్యార్థినీ విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ రాణి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. భౌతిక శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ పి.సూర్యనాగిరెడ్డి మాట్లాడుతూ రామన్ ఫలితము మరియు కామ్టన్ ఫలితములను విద్యార్థులకు వివరించారు. అంతేగాక సమాజంలోని మూఢనమ్మకాలను పారద్రోలాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఆలోచన సరలి, అనుభవ పూర్వక నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా ప్రస్తుత ఉద్యోగ అవకాశాలు కలిగి ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలను నేర్చుకుని ముందుకెళ్ళాలని కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి సుధాకర్ తెలియజేశారు. జువాలజీ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ బి.ప్రభావతి మాట్లాడుతూ భవిష్యత్తులో వర్చువల్ లెర్నింగ్ మరియు కంటెంట్ బేస్డ్ స్కిల్ చాలా అవసరమని కావున ప్రతి విద్యార్థి ఎక్కువ అంశాల మీద పట్టు సాధించి మార్కెట్ రెడీ కాండిడేట్ గా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బోటనీ అధ్యాపకుడు డాక్టర్ పి.శశికిరణ్, ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ కవిత, హిందీ అధ్యాపకుడు షౌకత్ అలీ, రుక్మిణీ బాయి, చక్రవర్తి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్లను తనిఖీ చేసిన జిల్లా అధికారి రామమోహన్‌రెడ్డి

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా అధికారి.

అనంతపురం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి బి.రామమోహన్‌రెడ్డి శుక్రవారం నియోజకవర్గంలోని ఓబుళాపురం చెక్‌పోస్టు మరియు రాయదుర్గం ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా వివిధ కేసుల్లో తగు సూచనలు అందించి అక్రమ మద్యం రవాణా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను వేలం వేయడం జరిగింది. మొత్తం ప్రభుత్వం నిర్ధారిత విలువ రూ.2,66,000కాగా వాహనాలను వేలం వేయడం ద్వారా రూ.4,38,429 సమకూరిందన్నారు. మొత్తం 72కేసులలో పట్టుబడిన 321.21లీటర్ల అక్రమ మద్యాన్ని ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ జయనాథ్‌రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మహేష్‌కుమార్, ఎస్సై పవన్ మరియు స్బింది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు.

**డి.హిరేహాళ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



ప్రమాదంలో గాయపడిన ఉమేష్

మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామానికి చెందిన ఉమేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగ గాయపడినట్లు డి.హిరేహాళ్ ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన మరిన్ని వివరాల మేరకు గొడిశెలపల్లి గ్రామానికి చెందిన ఉమేష్ గురువారం రాత్రి బాదనహాళ్ నుండి గొడిశెలపల్లి గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మార్గమధ్యంలోని దొడగట్ట గ్రామ సమీపంలో దొడగట్ట గ్రామానికి చెందిన డ్రైవర్ అభిషేక్ బొలెరో వాహనంతో ఢీ కొట్టినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఉమేష్ తలకు తీవ్ర రక్త గాయాలైయ్యాయన్నారు. వెంటనే స్థానికులు, బంధువులు బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు.

## మారెన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ

**కణేకల్లు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



మారెన్న దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటి సభ్యులు

వైసీపీ సీనియర్ నాయకుడు బ్యాంకు మాజీఅధ్యక్షులు మారెంపల్లి మారెన్న బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం శుక్రవారం శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం నందు నిర్వహించారు. కణేకల్లు గ్రామంలో వెలసిన శ్రీ వడియార్ శ్రీ చిక్కనేశ్వరస్వామి దేవాలయంలో ప్రతి అమావాస్య రోజున మధ్యాహ్నం పూట స్వామివారి సన్నిధిలో దాతలు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ నేపథ్యంలో ఈ శివరాత్రి అమావాస్య సందర్భంగా శ్రీ చిక్కనేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మారెంపల్లి మారెన్న బ్రదర్స్ వారి కుటుంబం వారు అనంతరం వీరి ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమంలో భాగంగా ప్రజలు కొన్ని వందల సంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం చేసిన దత మారెన్న దంపతులను ఆలయ కమిటి వారు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్

**బెలుగుప్ప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



విద్యార్థులు ప్రదర్శిస్తున్న పరికరాలను తిలకిస్తున్న ప్రధానోపాధ్యాయులు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను మండల విద్యాధికారి హరికృష్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్‌లు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన పరికరాలపై స్కూల్‌లో విద్యార్థులకు తెలియజేశారు. ఈ పరికరాలను తయారు చేయడానికి సైన్స్ టీచర్ మహ్మద్‌రఫి, ఉమాశంకర్, రామమూర్తిలు సహకరించారు. అందులో భాగంగా ఆ పాఠశాలలోని విద్యార్థులు ఆ పరికరాలపై ప్రతి ఒక్కరూ పరిశీలించి వాటి అంశాలను తెలుసుకున్నారు. మొదటి బహుమతిగా రెయిన్‌బోకు లభించింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోండి

### - ఫిర్యాదు చేసిన గంగవరం గ్రామ ప్రజలు

**బెలుగుప్ప, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



ఫిర్యాదు చేస్తున్న గంగవరం గ్రామ ప్రజలు

మండల పరిధిలో గంగవరం గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న నారాయణపై చర్యలు తీసుకోవాలని బెలుగుప్ప సబ్ ఇన్స్‌పెక్టర్ శివకు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీ ప్రజలు మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాల నుంచి మద్యం అక్రమంగా అమ్ముతూ చిన్న పిల్లలు, పెద్దలను మద్యానికి బానిసలను చేస్తున్నారని, దీంతో కలహాలు ఏర్పడి ఎప్పుడు వివాదాలు చోటు చేసుకుంటున్నాయని కావున వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్డిటి పాఠశాలలో మద్యం అమ్ముతున్నట్లు తెలియజేయడంతో ఆ గ్రామ ప్రజలు, పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ప్రశ్నించడంతో వారిపై నారాయణ తిరగబడుతున్నట్లు సుజాత, జానకమ్మ, లక్ష్మిదేవి, నాగవేణి, రమణ, మహేష్, అధిక సంఖ్యలో ఆ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఇమామ్ మోజన్లకు గౌరవ వేతనం విడుదల

**సత్య సాయి జిల్లా వైద్య ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని మసీదుల ముతవల్లిలు మరియు మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ద్వారా జీవో ఎంఎస్ నెంబర్ 21 క్లాజ్ 2(1) నమోదు చేయబడిన మసీదుల బ్యాంకు ఖాతాలకు వేతనాలు జమ చేయడం జరిగిందని ఉమ్మడి అనంతపురం జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రహీం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇమాములు, మోజనులకు గౌరవ వేతనం చెక్కు రూపంలో అందించవలనని ఆయా మసీదుల ముతవల్లి లకు ఆయన సూచించారు. స్టేట్ వక్ఫ్ బోర్డ్ లో రిజిస్టర్ చేయబడిన నోటిఫైడ్ మసీదులకు మాత్రమే బీ ఏ పథకం వర్తిస్తుందని , అయితే చాలామంది యజమాన్యాలు మసీదు రిజిస్ట్రేషన్ కి అవసరమైన పత్రాలను ఇంకా సమర్పించలేదని తెలిపారు. ఇది పథక నియమ, నిబంధనలకు విరుద్ధమని కావున పథకంలో చేర్చబడిన మసీదుల నిర్వహణలన్నీ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించవలసిందిగా తెలిపారు. మసీదు రిజిస్ట్రేషన్ కోసం అవసరమైన పత్రాలను 15 రోజులలోపు సమర్పించనీ ఎడల మస్జిద్ ఇమామ్ మోజన్ కి గౌరవ వేతనం చెల్లించడం వాయిదా వేయబడుతుందని పేర్కొన్నారు. దీనిపై అధిక వివరాల కొరకు 9966647586,9032557006 నెంబర్లను సంప్రదించాలన్నారు.

## పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

**ధర్మవరం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా కేంద్రాలలో అన్ని సదుపాయాలుకల్పించాలని ఆర్డీఓ మహేశకు ఎస్ఎఫ్ ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రదానంగా వేసవికాలం కావడంతో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు తాగు నీరు. మజ్జిగప్యాకెట్లను ఏర్పాటుచేయాలన్నారు. అంగవైకల్యంతో ఉన్న విద్యార్థులకు పరీక్ష రాసే తోడ్పాటును ఏర్పాటుచేయాలని, కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థులకు వీల్చైర్లు ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శినామాలనాగార్జున, నాయకులు అనిల్, శ్రీనాథ్, పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫర్ల కమిటీ ఎంపిక

**హిందూపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



ఎన్నికైన సభ్యులు ఫోటో

హిందూపురం ఫోటో, వీడియో గ్రాఫర్ల నూతన కమిటీని శుక్రవారం ఎన్నికల కమిటీ సభ్యులు నగేష్ బాబు, కృష్ణారెడ్డి, మణికంఠ స్వామి, రవీంద్రారెడ్డి, రమణారెడ్డి, ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా గంగారం, అధ్యక్షుడిగా చంద్రారెడ్డి, వైస్ ప్రెసిడెంట్గా కిరణ్ కుమార్, కార్యదర్శిగా నాగరాజును, ట్రెజరర్ గా సునీల్ రెడ్డిని, ఈసీ మెంబర్లుగా, రంగబాబు, టోనీ, మూర్తి లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు ఫోటో, వీడియో గ్రాఫర్లు శుభాకాంక్షలు తెలిపారు.

## పెరట కోళ్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

**కంబదూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



లబ్ధిదారులకు కోళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని స్థానిక వెలుగు కార్యాలయంలో శుక్రవారం పెరటి కోళ్ల పెంపకం జీవనోపాధి కింద 43 మంది లబ్ధిదారులకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వ కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ఆధ్వర్యంలో పెరటి కోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలోనే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. అనంతరం వెటర్నరీ అధికారులు మాట్లాడుతూ పెరటి కోళ్ల ఒక యూనిట్ ధర రూ.6000 ఉండగా అర్హులైన వారు రూ.2,400 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం సబ్సిడీ కింద .రూ 3600 రూపాయలు చెల్లించి జీవనోపాధి కింద పెరటి కోళ్లను లబ్ధిదారులకు అందజేస్తుందని అన్నారు. ఈ పథకం ఎస్టీలకు మాత్రమే వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఎడి రాధిక, వెలుగు ఏపీఎం రాజశేఖర్ ,మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ దండా వెంకటేశులు, మాజీ సర్పంచ్ శ్రీరాములు , ఆవుల తిప్పేస్వామి , గాజుల హనుమంత రాయుడు ,మారుతి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షిలో భక్తజన సందోహం మధ్యన చండీహోమం



కూష్మాండబలి కార్యక్రమంలో పాల్గొన్న రామానందన్

**లేపాక్షి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

లేపాక్షి శ్రీదుర్గా వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రామానందన్ ఆధ్వర్యంలో వేదపండితులు సునీల్‌శర్మ నేతృత్వంలో యాగశాలలో చండీహోమం నిర్వహించారు. ఉదయం అలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాస్ కుమార్‌లు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. దుర్గాదేవికి కుంకుమార్చన, తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం శివపార్వతులను సింహ వాహనంపై ఊరేగించారు. 11 గంటల సమయంలో సునీల్‌శర్మ నేతృత్వంలో వేదపండితులు చండీహోమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చండికా మహాత్యాన్ని వేద పండితులు వివరించారు. ఈ సందర్భంగా హోమకర్తలుగా టిడిపి కన్వీనర్ జయప్ప, ఎంపిటిసి లలితమ్మ, నిఖిల్‌కృష్ణ దంపతులతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం కుష్మాండబలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 101 ద్రవ్యాలతో కూష్మాండబటిని ఆలయంలో ఊరేగించారు. వీరభద్రస్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కూష్మాండబలి హోమద్రవ్యాలను ఆలయంచుట్టూ ఊరేగింపుగా తీసుకెళ్లి యాగశాలకు చేర్చారు. ఈ సందర్భంగా వేదమంత్రాల నడుమ మహాపూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. అనంతరం సాయంత్రం 5 గంటలకు పారవేటోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనంద్‌కుమార్, వెచ్చం సుబ్రమణ్యం, అన్నదాన కమిటీ సభ్యులు రాంప్రసాద్, అంజనరెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, బుల్లెట్ రవి, ఎన్‌బికె మూర్తి, అనిల్, తిప్పారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతి నిర్వహిస్తున్న దృశ్యం

## మైనారిటీల కొరకు రూ.5434 కోట్లు కేటాయించడం పట్ల హర్షం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మహమ్మద్ రఫీ

రాష్ట్ర బడ్జెట్లో మైనార్టీల సంక్షేమానికి రూ.5434 కోట్లు కేటాయించడం పట్ల తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగపు కార్యదర్శి మహమ్మద్ రఫీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ , మైనారిటీ న్యాయ శాఖ మంత్రి ఎన్ .ఎం .డి. ఫారుక్, రాష్ట్ర మైనార్టీ సలహాదారులు లీతి షరీఫ్, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మోలానా ముస్తాక్ అహ్మద్, పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేసారు. మహమ్మద్ రఫీ తో పాటు, మైనారిటీ జిల్లా నాయకులు షామీర్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు అసిన్ చిన్న కుల్లాయప్పా , మైనారిటీ సోదర సోదరీ మణులు మాట్లాడుతూ జనారంజకమైన బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది అన్నారు. మైనార్టీల అభివృద్ధికి ఎన్నడూ తెలుగుదేశం పార్టీనే ఆదుకుంటుంది అని గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉర్దూ యూనివర్సిటీ కి 2000 ఎకరాలలో ఏర్పాటు,నాంపల్లిలో హాజ్ హౌస్ నిర్మాణం, పాతబస్తీ అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం, ప్రస్తుతం కడపలో హాజ్ హౌస్ 90 పూర్తి చేయడం జరిగింది.ఇమామ్ మోజన్ లకు జీతాలు మొదలుపెట్టింది టీడీపీ పార్టీనే అన్నారు. అంతేకాక ముస్లిం వెనుకబడిన వారకి దుకాణ్ మకన్, ఆదరణ పథకం,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టీడీపీనే షాదిఖానా,ఖాభారస్తాన్ లకు నిధులు కేటాయించి అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర చరిత్రలో 5434 వేల కోట్ల బడ్జెట్ కేటాయించడమే దానికి నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు. రేపటి నుండి మొదలుకాబోతున్న రంజాన్ మాసంలో ముస్లిం ఉద్యోగులు 1గంట ముందే ఆఫీస్ల నుండి పోవుటకు అనుమతించబడిందని, నమాజ్ కొరకు మసీద్ లలో అవసరమైనా ఏర్పాటు చేయాలనీ అధికారులకు ఆదేశాలు జారిచేయటం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ సందర్భంగా వారు విదీతి ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలియజేసారు.

03ATP28_03ATP28.qxd 28-02-2025 PM 11:27 Page 1



# పివికెకె ఐటిలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక రుద్రంపేట రోడ్డులోని పివికెకె ఇంజినీరింగ్ కళాశాలల (అటానమస్)లో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, అధ్యక్షతన జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జెఎన్‌టియు భౌతిక శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్.పద్మ సువర్ణ మాట్లాడుతూ..విజ్ఞాన శాస్త్రంయొక్క ఆవశ్యకతను, ప్రాచీన కాల పద్ధతులను నేటి కాలానికి అనుసంధానిస్తూ దానిలోని పరమార్థాన్ని విద్యార్థులకు తెలియజేస్తూ ఉత్తేజపరిచారు. తదుపరి కళాశాల చైర్మన్ డాక్టర్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రన్ని ప్రస్తుత కాలంలో అవలంబిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీల వాడకంలో ఎలా ఉపయోగిస్తున్నామో, వాటి ఉపయోగాలను చక్కగా వివరించారు. కళాశాల ప్రిన్సి పాల్ మాట్లాడుతూ.. మన జీవన మనుగడలో విజ్ఞాన శాస్త్రానికి ఉన్న గొప్పతనాన్ని ఉదాహరణలతో వివరించారు. కళాశాల మేనేజ్‌మెంట్ రెప్రజెంటేటివ్ కె.శ్రీకాంత్‌రెడ్డి, ఏఓ డాక్టర్ ఎ.మనోహర్‌రెడ్డి విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగించుకొని సమాజానికి ఉపయోగపడే కొత్త ఆవిష్కరణలను రూపొందించాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు, పోస్టర్లు ,ఫేస్ పెయింటింగ్‌లు అతి థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో గెలుపొందిన వారికి అతిథులచే బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి.లక్ష్మి నరసప్ప, కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వాసుదేవరెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రొఫెసర్ ఆర్.పద్మ సువర్ణను సన్మానిస్తున్న దృశ్యం

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్

## - అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఎన్డీఏ ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన ఆర్థిక బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ అమలుకు అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగిందన్నారు. తల్లికి వందనం పథకం, రైతులకు అన్నదాత సుఖీభవ పథకం, ఉచిత బస్సు సౌకర్యం, టిడ్కో ద్వారా 2 లోల ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 7 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు, ఎస్సీలకు అదనంగా 50వేలు, ఎస్టీలకు అదనంగా 75వేలు బడ్జెట్ నిధులు కేటాయించడం శుభ పరిణామం అన్నారు.

జిల్లాలో చేనేత మగ్గాలపై ఆధారపడే వారికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు, ఎరమగ్గాలపై ఆధారపడే వారికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, నాయీబ్రా హ్మణులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, దీపం 2కింద నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. వృద్ధుల సంరక్షణ కోసం 12 వృద్ధాశ్రమాలు నిర్మించడం, ఆదరణ పథకం ప్రారంభించడం పట్ల పేద వర్గాలకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగు తుంద న్నారు. అలాగే మత్స్యకారులకు 10వేలు నుంచి 20వేల వరకు రుణాలు అందించడం ద్వారా మత్స్యకార కుటుంబాలకు మేలు జరుగుతుం దన్నారు. ఎన్టీఆర్ వైద్యసేవలను కొనసాగిస్తూనే 25 లోల ఆరోగ్య భీమా పథకం అమలు చేయడం ద్వారా పేద మధ్య తరగతి వర్గాలకు లబ్ధి కలుగు తుందన్నారు. బడ్జెట్ అన్ని రకాల వర్గాలకు మేలు చేకూర్చే విధంగా ఉందని కొనియాడారు. బడుగు బలహీన, బిసి, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ వర్గాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ రూపొందించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు.



సరిపూటి రమణ

# పిఆర్‌సి అమలుకు కేటాయింపులేవి.. ఎస్టియు నేత

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

2023 జులై నుంచి అమలు చేయవలసిన 12వ పిఆర్‌సి ఇప్పటికే 20 నెలలు ఆలస్యమైనప్పటికీ, ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పిఆర్‌సి, ఐఆర్ అమలు కొరకు నిధుల కేటాయింపులపై స్పష్టత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం అనంతపురం (ఎస్‌టియు) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎన్.రమణారెడ్డి ఎస్.రామాంజినేయులు తెలిపారు. సిపిఎస్/జిపిఎస్ కన్నా మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీపై బడ్జెట్‌లో ఎటువంటి ప్రకటన లేదన్నారు. అలాగే పాఠశాల విద్యకు గత సంవత్సరం 10.15శాతం నిధులు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ 9.86శాతం మాత్రమే నిధులు కేటాయించారన్నారు. ఆర్థిక మంత్రి విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ జీవిత కాలానికి ప్రణాళిక వేస్తే ప్రజలకు విద్య నేర్పండి అని చైనీయుల సామెతను ఉటంకించారని, విద్యా రంగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ దానికి తగినన్ని నిధులు బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందిస్తామని చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నా మన్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకు మాత్రమే వర్తింపచేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయలేదన్నారు.



ఎన్.రమణారెడ్డి

# వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్‌పై అసెంబ్లీలో ప్రతి ఎమ్మెల్యే తమ గళం వినిపించాలి

## - ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి యూత్ వింగ్ అధ్యక్షుడు క్రాంతి కుమార్

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అసెంబ్లీ సమావేశాల్లో ప్రతి ఒక్క ఎమ్మెల్యే వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్‌పై తమ గళం వినిపించాలని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులు క్రాంతికుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాల్మీకి బోయల దాదాపు 50 లక్షల జనాభా కలిగి ఉన్నారన్నారు. వాల్మీకి బోయల ఎస్టీ పునరుద్ధరణపై దశాబ్దాల కాలంగా ఉద్యమాలు చేపట్టిన ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికల్లో ఓట్ బ్యాంకు కోసం వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేరుస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం తర్వాత పట్టించుకోకపోవడం పరిపాటిగా మారిందన్నారు. 2017 అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా ఎన్డీయే కూటమి ప్రభుత్వం వాల్మీకులు పట్ల చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.



క్రాంతి కుమార్

# పశువైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

## జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు వైద్య విద్యార్థుల సమస్యలపై నియోజకవర్గ కేంద్రంలోని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మనాభంకు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ హ్యూమన్ వైద్య విద్యార్థులతో సమానంగా ఇవ్వాలని శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయ విద్యార్థులు ఈ నెల 3వ తేది నుంచి తరగతుల గదులు బహిష్కరించి సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గుంటూరు పశుఆసుపత్రిలో సమ్మెచేస్తున్న విద్యార్థులకు సంఘీభావంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరుపున మద్దతు తెలియజేస్తున్నామన్నారు. 2013 నుంచి 7వేల స్టైఫండ్‌తో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్పటి నుంచి ప్రభుత్వాలు స్టైఫండ్ పెంచక పోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 1500లకుపైగా పశువైద్య ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత కార్మిక సంఘం చేనేత మధు, వెంకటరెడ్డి, వెంకట రాము డు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఏడి పద్మనాభంకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## నూతన ఆవిష్కరణలన్నింటికీ బేసిక్ సైన్స్ మూలాధారం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విజ్ఞాన శాస్త్రంలో నూతన ఆవిష్కరణలన్నింటికి బేసిక్ సైన్స్ మూలాధారం అని ఎస్‌కెయు మాజీ విసి డా.కె.హుస్సేన్‌రెడ్డి పేర్కొ న్నారు. శుక్రవారం స్థానిక శ్రీసాయిబాబా జాతీయ కళాశాలలో నేషనల్ సైన్స్‌డే సందర్భంగా జాతీయ సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్కే యూనివర్సిటీ మాజీ విసి డా.కె.హుస్సేన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా ప్రిన్సిపాల్ సి.సరిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సైన్స్ ఉపయోగించి ప్రకృతిలోని విషయాలను వివరించ వచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వి.సుకన్య, ఎం.బాబా ఫకృద్దీన్, డా.ఎం. నాగేంద్ర వరప్రసాద్, బి.మాలతి, డా.జిఎన్ రామకృష్ణ, సి.మంజువాణి, ఎం.బైను, బేగం, ఎం.సురేంద్ర, జి.రేష్మ, సి.శ్రీలత, ఆర్.మాధవి, జి.మౌనిక, ఎస్.అస్తియా, ఎ.అహల్య, ఎ.శాంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సి.సరిత

## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కోర్టు రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలను పాఠశాలల ఏజిఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫిబ్రవరి 28న సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించారు. అందువలన ప్రతి సంవత్సరం మనము ఆరోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుం టున్నామని తెలిపారు. ఇందుకు గాను 1930లో నోబుల్ బహుమతి లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం, ఏఓ గోపాల్, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఇర్షాద్, డీన్లు అప్పల నాయుడు, సిరా జుద్దీన్, ప్రైమరీ ఇన్‌చార్జ్ భారతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



సైన్స్ దినోత్సవ వేడుకలను తిలకిస్తున్న దృశ్యం

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా సైన్స్‌డే దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో శుక్రవారం సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని విజ్ఞానాన్ని పెంపొందించే సైన్స్‌డే దినోత్సవం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల డైరెక్టర్లు ఎంపి శ్రీనివాసులు, సి.కరుణాకర్ బాబు, ప్రిన్సి పాల్ జి.లావణ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను పి.సోమ శేఖర్, పి.రామకృష్ణ విచ్చేసి పరిశీలించి, పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సైన్స్‌డే వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ వేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

రాప్తాడు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో సైన్స్‌డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ విబిఆర్.శర్మ, చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూసర రవీంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పేపర్ ప్రెసెంటేషన్ పోస్టర్ ప్రెసెంటేషన్, టెక్నికల్ మోడల్స్‌ను ప్రదర్శించారు. గెలుపొందిన విద్యా ర్థులకి బహుమతులు కళాశాల ఎంపిడి వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సి పాల్ డాక్టర్ టి.విష్ణు వర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓవి వెంకట శివా రెడ్డి, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ డి.మధుసూధన్‌రెడ్డి, ఆర్ అండ్ డి డైరెక్టర్ డీ రాఘు వరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యాలు

# ఇంటర్ విద్యార్థులకు శుభ వార్త

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

అర్బన్ బ్యాంక్ చైర్మన్, తెలు గుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి డా.జె.యల్.మురళీధర్ ఆధ్వర్య ంలో ఇంటర్ సెకండియర్ చదు వుతున్న విద్యార్థినులకు ఎంసె ట్, నీట్, పదవ తరగతి విద్యా ర్థులకు పాలిటెక్నిక్, ఏపిఆర్జెసి, ఆర్జిటి, ఐఐటి కోచింగ్ సీనియర్ అధ్యాపకులచే ఉచిత శిక్షణ బాలికలకు మాత్రం ఏర్పాటు చేసివున్నారు. పేద బాలికలకు ఉచితంగా హాస్టల్ సౌక ర్యాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్టు జెఎల్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఉచిత శిక్షణ కొరకు నమోదు చేసుకోవలసిన అడ్రస్ శేఖర్ కోచింగ్ సెంటర్ జి.ఆర్.ఫంక్షన్ హాల్ ఎదురుగా మూడవ రోడ్డు అనంతపురం, 9440045441లో సంప్రదించాలన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ దూసుకెళ్తోంది

అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో నేషనల్ సైన్స్‌డే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ బోటని అసోషి యేషన్ మాజీ అధ్యక్షులు, బోటనీ రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య పుల్లయ్య ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆచార్య పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్క విద్యార్థి పుస్తకాలను చదవడం రాయడం అలవాటుగా చేసుకో వాలని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ విపరీ తంగా అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధికి యువత ముఖ్యంగా భాగస్వామ్యం వహించడం ఆనందంగా ఉంటుందని వారు తెలి పారు. కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి అనేక మంది పరిశోధకులు దేశంలో మంచి స్థానంలో ఉన్నారని తెలిపారు. పేటెం ట్లను సాధజ ంచడంలోనూ భారతదేశాన్ని అగ్రగామిగా నిలపడం లోనూ యువత యొక్క ప్రాముఖ్యత ఎక్కువగా ఉందని వారు అభిప్రాయ పడ్డారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. పుల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. 150 పుస్తకాలను ప్రచురించడం చాలా గొప్ప విషయమని వారు తెలిపారు. విద్యార్థులందరూ క్రమశిక్షణతో మెలగాలని శాస్త్ర డిపార్ట్‌మె ంట్ సాంకేతిక రంగాలలో అగ్రపదానికి చేరుకోవాలని వారు తెలిపారు. ఆచార్య నరసింహ ప్రిన్సిపాల్ సివి.రామన్ జీవిత చరిత్ర గురించి వివరించారు. వర్సిటీ రెక్టార్ ఆచార్య వెంకటనాయుడు విద్యార్థులకు సైన్స్‌డే సందర్భంగా నిర్వహించిన పలు వ్యాసరచన, వక్తృత్వ క్విజ్, పోస్టర్‌ప్రజెంటేషన్ గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమానికి కన్వీనర్‌గా బయోటెక్నాలజీ ఆచార్యులు డాక్టర్ డి.మురళీరావు వ్యవహరి ంచారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఆచార్యులు ప్రొఫెసర్ రాంగోపాల్, శ్రీని వాస్, అనిత, టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ రిసర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



రిటైర్డ్ ప్రొఫెసర్ పుల్లయ్యను సన్మానిస్తున్న దృశ్యం



సదస్సులో పాల్గొన్న ప్రొఫెసర్స్

# గోరంట్ల మాధవ్‌పై రాజ ద్రోహం కేసు నమోదు చేయాలి

## - అంతర్యుద్ధం అంటే అర్థం ఏంటి - కూటమి ప్రభుత్వాన్ని కూలదోసే ప్రయత్నం చేస్తున్నారా..?

## - జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన టిడిపి, జనసేన నేతలు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

హిందూపురం మాజీ ఎంపి గోరంట్ల మాధవ్ మరో వివాదంలో చిక్కుకున్నారు. గురువారం విజయవాడ పోలీసుల నుంచి నోటీసులు అందుకున్న మాధవ్ రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటూ చేసిన వ్యాఖ్యల మీద తెలుగుదేశం పార్టీతోపాటు జనసేన నాయకులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే అంశంపై వారు జిల్లా ఎస్పీ జగదీష్‌కు ఫిర్యాదు చేశారు. అనంతపురం జిల్లా పోలీసు కార్యా లయానికి వచ్చిన టిడిపి, జనసేన నాయకులు గోరంట్ల మాధవ్ చేసి న వ్యాఖ్యలపై ఫిర్యాదు చేసి, దానికి సంబంధించిన వీడియోలను అందజేశారు. రాష్ట్రంలో అంతర్యుద్ధం రానుందంటే ప్రభుత్వాన్ని అస్థిరపరి చేందుకు గోరంట్ల మాధవ్‌తోపాటు వైసిపి శ్రేణులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోందని వివరించారు. రాష్ట్రంలో అలజడులు సృష్టించి, వ్యక్తులు, వర్గాల మధ్య వైశ్యమ్యాలు సృష్టించే ప్రయత్నం జరుగుతోం దన్నారు. అందుకే గోరంట్ల మాధవ్‌ని అరెస్టు చేసి విచారించాలని వారు విజ్ఞప్తి చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ కూడా సానుకూలంగా స్పంది ంచినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. అనంతరం టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, తెలుగు యువత జిల్లాప్రధాన కార్య దర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మినరసింహా, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్ మాట్లాడుతూ.. మొదటి నుంచి వివాదాలతో గోరంట్ల మాదవ్ వార్తల్లో ఉన్నారని, ఆయన పబ్లిసిటీ కోసం ఏమైనా చ ఏస్తారన్నారు. సిఐగా ఉన్నప్పటి నుంచి ఆయన తీరు ఇలానే ఉం దన్నారు. అత్యాచార బాధితుల పేర్లను బహిరంగంగా చెప్పినందుకు కేసులు నమోదయ్యా యన్నారు. దీనిపై ఫిర్యాదు చేసింది కూడా గతంలో వైసిపిలో ఉన్న వాసిపద్మ అని గుర్తు చేశారు. దీనిపై కూటమి ప్రభుత్వానికి ఏంటి సంబంధం అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తెలుగు యువత నగర అధ్యక్షులు బొమ్మినేని శివ, సరిపూటి శ్రీకాంత్, అమర్ యాదవ్, రామలింగం, జనసేన నగర ప్రధాన కార్యదర్శి మెదర వెంకటేష్, నాయకులు శరణ్య, ఆకుల అశోక్, అనిల్‌కువ ార్, సంతోష్, విశ్వనాథ్, మంజుల, జయమ్మ, శైలజా, సరిత, రామ్మోహన్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న టిడిపి, జనసేన నేతలు



మాట్లాడుతున్న టిడిపి, జనసేన నాయకులు

# పెరటి కోళ్ళ పెంపకంతో ఆర్థికాభివృద్ధి

## - టిడిపి నాయకులు కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, రమేష్‌నాయక్ వెల్లడి - గ్రామాల్లో గిరిజనులకు పెరటి కోళ్ళ పంపిణీ

పామిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పెరటి కోళ్ళ పెంపకంతో మహిళలు అదనపు ఆధాయాన్ని పొందుతూ ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చని టిడిపి నాయకులు, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, రాష్ట్ర గిరిజన సహకారసంస్థ డైరెక్టర్ రమేష్‌నాయక్ పేర్కొన్నారు. మండల పరిదిలోని కోనేపల్లి, పాళ్యంతండా, రామగిరి ఎగువ, దిగువతండా, నీలూరు గ్రామాల్లో పెరటి కోళ్ళ పెంపకం జీవనోపాధి కింద గిరిజనులకు డిఆర్‌డిఏ సహకారంతో శుక్రవారం పెరటి కోళ్ళను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పెరటి కోళ్ళ పెంపకం లాభాదాయకంగా ఉంటుందని అందువల్ల ఈపథకాన్ని గ్రామీణ షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభ్యున్నతే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. వెలుగు ఏపిఎం నల్లప్ప మాట్లాడుతూ పెరటి కోళ్ళ పెంపకం అని కోనేపల్లి 5 యూనిట్లు, పాళ్యంతండా 5 యూనిట్లు, రామగిరి ఎగువతండా 5 యూనిట్లు, రామగిరి దిగువతండా 9 యూనిట్లు, ఎద్దులపల్లి 1 యూనిట్, నీలూరు 5 యూనిట్లు మొత్తం 30 యూనిట్లు మంజూరు అయ్యాయని ఒక్కో యూనిట్‌కు 16 పెరటి కోళ్ళు (11 పెట్టెలు 5 పుంజులు) ఉంటాయని తెలియజేస్తూ 1 యూనిట్ రూ.6 వేలు అయితే రూ.3600 సబ్సీడీ కాగా లబ్దిదారులు రూ.2400 చెల్లిం చాలని వివరించారు. ఇదిలా వుండగా పెరటి కోళ్ళకు దాణా, వాధుల నివారణకు అవసరమైన మందుల (కిట్)ను లబ్దిదారులకు అందజే శారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ కౌన్సిలర్ మహబూబ్‌బాషా, వెటర్నీరీ వైద్యురాలు డాక్టర్ సాయిసుప్రజ, టిడిపి నాయకులు గీతా హోటల్ నిర్వాహకులు వెంకట్రా మిరెడ్డి, ప్రతా ప్‌రెడ్డి, వాల్మీకి గోపాల్, శివ అభిరామ్, వెంకటేష్, రా ము, రామా ంజనేయులు, యువజన విభాగం నాయకులు రవి, లబ్దిదారులైన గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు పెరటి కోళ్ళను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

## బి సి సబ్సిడీ రుణాలను గ్రామసభలో ఎంపిక చేయాలి - జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున

అనంతపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బి సి సబ్సిడీ రుణాలను గ్రామసభలు ఏర్పాటుచేసి ఎంపిక చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీసీ కార్పొరేషన్ కార్యాలయం ముందు బీసీ రుణాలు అందరికీ అందేలా చూడాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ముఖ్య అతిథులు సిపిఐ జిల్లా సహాయ కార్య దర్శి చిరుతల మల్లికార్జున ఏపీ చేతి వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ...రాజకీయ జోక్యం వలన బీసీ సబ్సిడీ రుణాలు అర్హులైన వారికి అందడం లేదన్నారు. బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు గ్రామసభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని అప్పుడే లబ్దిదారికి లోన్ అందుతుంది సీఎం చంద్రబాబునాయుడు మంచి ఉద్దేశంతో బీసీ సబ్సిడీ రుణాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిందన్నారు. రాజకీయ జోక్యం చేసుకొని సబ్సిడీ లోన్లు నీరుగారుస్తున్నాయి ఇది సరైంది కాదని హెచ్చరించారు. కార్పొరేషన్ దగ్గర బీసీ సబ్సిడీ రుణాలు అందరికీ అందించాలని ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి రామకృష్ణ,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్ గౌడ్, చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు సి నాగప్ప, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు, చేతి వృత్తిదారుల సమాఖ్య నగర అధ్యక్షులు కార్యదర్శి భూషణ, వవీ రాంజి, గౌరవ అధ్యక్షులు ఈశ్వరమ్మ, యువజన సమాఖ్య జిల్లా నాయకులు ధను, నాయి బ్రాహ్మణ వృత్తి దారుల సమాఖ్య నగర అధ్యక్షులు గోవిందరాజులు, గీత కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి రఘు, రైతు సంఘం నాయకులు రామకృష్ణ భాష వెంకట్ రాముడు, నారాయణస్వామి, శివ,ఆదినారాయణ, దుర్గాప్రసాద్, సిపిఐ నగర కార్యదర్శి అలిపిర తదితరులు పాల్గొన్నారు.





ధర్నా నిర్వహిస్తున్న చేతి వృత్తిదారుల సమాఖ్య నాయకులు

# మనుషుల ప్రాణాలు కన్నా డంపింగ్ యార్డ్ పై ప్రేమ మిన్న - సిపిఎం

అనంతపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

డంపింగ్ యార్డ్ ను తొలగించాలని కోరుతూ సిపిఎం నగర్ కమిటీ ఆధ్వర్యంలో రెండవ రోజు పాదయాత్ర రాజీవ్ కాలనీ పంచాయతీలోని పలు కాలనీలలో కొనసాగినది. శుక్రవారం లెక్చరర్ కాలనీ నుండి ప్రారంభమైన పాదయాత్రకు లెక్చరర్స్ కాలనీ ప్రెసిడెంట్ కిష్టప్ప గారు, ఉపాధ్యక్షులు సురేష్ గారు, కాలనీ పెద్దలు కృష్ణారెడ్డి, టీవీ రెడ్డి, రమేష్ రెడ్డి తదితర కాలనీ పెద్దలందరూ డంపింగ్ యార్డ్ తొలగించాలని సిపిఎం చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. సిపిఎం పార్టీ చేస్తున్న ఈ కార్యక్రమం ఎంతోమంది ప్రాణాలకు హాని కలిగించే విషపు గాలి, దుర్వాసన, కలుషితమైన వాతావరణం నుండి కాపాడాలని మీరు చేస్తున్న పోరాటం విజయం సాధించాలని దీవించారు. పాదయాత్ర భగత్ సింగ్ నగర్, నేతాజీ నగర్, ముత్యాలమ్మ కాలనీ ,సత్య సాయి నగర్ ,ప్రియాంక నగర్ ,మహాదేవ నగర్, గణే నాయక్ నగర్ లో పర్యటించినది. ఎక్కడికి వెళ్ళినా డంపింగ్ యార్డ్ సమస్య చాలా తీవ్రంగా ఉందని కావున ఈ డంపింగ్ యార్డ్ తొలగించే వరకు మేమందరం కూడా మీతో కలిసి వస్తామని చెప్పారు. ఈ సందర్భంగా 39 ఛానల్ హనుమంత్ రెడ్డి గారు పాదయాత్రలో పాల్గొని మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాల కంటే డంపింగ్ యార్డ్ నాయకులకు ఇష్టంగా తయారైందని విమర్శించారు. ఆపదలు వచ్చినప్పుడు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టే ప్రభుత్వాలు ఇంతమంది ప్రాణాలకు ఇబ్బంది కలిగిన డంపింగ్ యార్డ్ ను తొలగించడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిసు ్తన్నారో అర్థం కావడం లేదని వాపోయారు. నేను కూడా చాలా మార్లు అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ఈరోజు జరిగిన పాదయాత్రలో వైసీపీ సర్పంచ్ ఆషాభి, సిపిఎం న్యూ డెమోక్రసీ నాయకులు వీర నారప్ప, మాజీ సర్పంచ్ హుస్సేన్ ,రాజీవ్ కాలనీ టిడిపి నాయకులు రసూల్ తదితరులు పాల్గొని పాదయాత్రకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి రామి రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వెంకటనారాయణ, ముర్తుజ రాజీవ్ గాంధీ ఉపసర్పంచ్ మసూద్ ,నగర కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, ఇర్ఫాన్ నగర కమిటీ సభ్యులు ఎన్టీఆర్ సీన, రాజు, వెంకటేష్ ,గఫూర్, లతీఫ్ రాజీవ్ కాలనీవాసులు డేవిడ్ ,నూరుల్లా, శీన ,రాము ,లాలు షేక్షా, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

## బడ్జెట్‌లో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మొండి చేయి

### - ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణారెడ్డి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

వేల కోట్ల బకాయిల (డిఎ, పిఆర్‌సి) చెల్లింపు ఊసేలేదని, ఎపిజిఎల్‌ఐసి మెచ్యూరిటీ క్లెయిమ్స్‌కు నిధుల కేటాయింపు లేదని ఎస్‌టియు జిల్లా నేత ఎన్.రమణారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్ల నుంచి ఎదురు చూస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాలసీ కాల పరి మితి తీరిన తరువాత, కొందరు అనా రోగ్యంతో మరికొందరు ప్రమా దవశాత్తు సర్వీసులో మరణించారు. వారి డెత్ క్లైయిమ్ నామినీకి ఇవ్వక రెండేళ్లు దాటిపోయిందన్నారు. ఇంతకంటే దారుణం, ఘోరం ఇంకోటి లేదన్నారు.



ఎన్ రమణారెడ్డి


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రీజనల్ కార్యాలయము, అనంతపురము

బంగారు నగల వేలం ప్రకటన

| క్రసం | ఖాతానెంబరు | ఖాతాదారుని పేరు | బరువు గ్రా॥ |
|---|---|---|---|
| | | **గార్లదిన్నె శాఖ, వేలం తేది:06.03.2025** | |
| 1. | 217016540005721 | ఎరుకల సందీప్ కుమార్, తండ్రి:వై. సుంకన్న డోర్.నెం.3/203, నాగలగుడ్డం గ్రా॥, శింగనమల మం॥ | 38.00 |
| 2. | 217016540007524 | ఎరుకల సందీప్ కుమార్, తండ్రి:వై. సుంకన్న డోర్.నెం.3/203, నాగలగుడ్డం గ్రా॥, శింగనమల మం॥ | 27.90 |
| 3. | 217016540005871 | బి. భాగ్యలక్ష్మి, భర్త: బ్యాల్ల శ్రీనివాసులు, డోర్.నెం.2/100 పి.కొత్తపల్లి గ్రా॥ పెనకచర్ల-515731 | 37.90 |
| | | **నార్పల శాఖ, వేలం తేది:05.03.2025** | |
| 4. | 330426540006927 | బూసగాని ఇంద్రజ, భర్త: రాజశేఖర్, డోర్.నెం.2-93 కర్నపూడిక వెంకటాంపల్లె, నార్పల-515425 | 25.00 |
| 5. | 330426630001131 | బూసగాని ఇంద్రజ, భర్త: రాజశేఖర్, డోర్.నెం.2-93 కర్నపూడిక వెంకటాంపల్లె, నార్పల-515425 | 32.70 |
| 6. | 330426540009155 | బూసగాని ఇంద్రజ, భర్త: రాజశేఖర్, డోర్.నెం.2-93 కర్నపూడిక వెంకటాంపల్లె, నార్పల-515425 | 21.70 |
| | | **తలుపుల శాఖ, వేలం తేది:05.03.2025** | |
| 7. | 057016540009433 | బండ రాజు, తండ్రి: బలిరెడ్డి, డోర్.నెం.8/24 మెయిన్ రోడ్డు, తలుపుల-515581 | 32.40 |
| 8. | 057016540008815 | బండ రాజు, తండ్రి: బలిరెడ్డి, డోర్.నెం.8/24,మెయిన్ రోడ్డు, తలుపుల | 20.00 |

గమనిక: ఎటువంటి కారణం తెలుపకనే వేలం వాయిదా వేయుటకు గాని, పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు.వేలం నియమనిబంధనల కొరకు బ్రాంచి మేనేజర్లను సంప్రదించవలెను.

వేలం సమయం: సా॥4.30 గం॥లకు

తేది: 28.02.2025 సం/- చీఫ్ మేనేజర్, రీజనల్ ఆఫీస్, అనంతపురము

04ATP28_04ATP28.qxd 28-02-2025 PM 11:23 Page 1



## ఆగిన అభివృద్ధిని పరుగులు పెట్టిచేలా..కూటమి ప్రభుత్వ మొదటి పూర్తి బడ్జెట్
### - ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఆగిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ పేదల జీవితాన్ని మార్చే కూటమి ప్రభుత్వ మొదటి పూర్తి బడ్జెట్ అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్ర గతిని మార్చబోతోందని వైసిపి అరాచక పాలనలో ఆగమ్యగోచరంగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ గాడిలో పెట్టనుంది. ఓ వైపు సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, ఆగిన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని పరుగులు పెట్టించేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తోందని, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. అందుకు నిదర్శనమే ఈ బడ్జెట్.. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్‌లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారన్నారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనా ర్టీల సంక్షేమానికి అద్దం పట్టేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. వైసిపి అరాచక పాలనలో రాజధాని లేకుండా పోయిన రాష్ట్రానికి కలల రాజధాని వస్తోంది, అందుకోసం అమరావతి నిర్మాణం కోసం రూ.6వేల కోట్లు కేటాయించింది మా ప్రభుత్వం అన్నారు. అభివృద్ధిలో భాగంగా రోడ్ల నిర్మాణం, మరమ్మ త్తులు 2,220 కోట్లు, కోర్టులు, ఎయిర్‌పోర్టులకు 605 కోట్లు, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌కు 27,518 కోట్లు, ఆదరణ పథకానికి 1000 కోట్లు, మనబడి పథకానికి 3,486 కోట్లు, తల్లికి వంద నం పథకానికి 9,407 కోట్లు, దీపం పథకం 2.0 పథకానికి 2, 601 కోట్లు, బాల సంజీవిని పథకానికి 1163 కోట్లు కేటా యించిందని, నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉచిత విద్యుత్ అందించేందుకు 450 కోట్లు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ 400 కోట్లు కేటాయించిందని, రైతేరాజు నినాదాన్ని నిజం చేసేందుకు అన్న దాత సుఖీభవ పథకానికి 6300 కోట్లు, ధరల స్థిరీకరణ నిధికి 300 కోట్లు, సాగునీటి ప్రాజెక్టులకు 11,314 కోట్లు, పోలవరం నిర్మాణానికి 6,705 కోట్లు, జలజీవన్ మిషన్‌కు 2,800 కోట్లు, వ్యవసాయానికి 48వేల కోట్లు కేటాయించి రైతుల పట్ల చిత్త శుద్ధిని నిరూపించుకున్నామన్నారు. పేదలకు వైద్య భారం తగ్గించేందుకు 25లక్షల భీమా పథకాన్ని అందించనున్నాం. ఇందుకోసం బడ్జెట్‌లో 19265 కోట్లు, రాష్ట్ర చరిత్రలోనే తొలి సారి తెలుగు భాష అభివృద్ధికి 10 కోట్లు, ఎసీ ్స, ఎస్టీ, బిసి స్కాలర్ షిప్‌లకు 3,377 కోట్లు, మనబడి పథకానికి 3486 కోట్లు, తల్లికి వందనం పథకానికి 9407 కోట్లు, బాల సంజీవని పథకానికి 1163 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. పేదల సొంతింటి కల సాకారం చేసేందుకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 7 లక్షల ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటోంది మన ప్రభుత్వం, టిడ్కో పథకంకు 2 లక్షల ఇళ్ల నిర్మా ణం, ఎస్సీలకు అదనంగా 50వేలు, ఎస్టీలకు 75వేలు ఇవ్వనుంది మనందరి మంచి ప్రభుత్వం అన్నారు.

## బడ్జెట్‌లో మహిళలు, నిరుద్యోగులకు అన్యాయం
### -ఎన్నికల హామీల అమలుకు అరకొర కేటాయింపులు ఘోరం
### -విలేఖరులతో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో మహిళలు, నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ఉరవకొండ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశ పెట్టిన అనంతరం ఆయన జిల్లా కేంద్రం అనంతపురంలోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద బడ్జెట్‌గా చెప్పుకుంటున్నప్పటికీ బడాయి బడ్జెట్ తప్ప ఏ వర్గాన్ని ఉత్సాహ పరిచేటువంటి అంశాలు ఏమాత్రం లేవన్నారు. సంపద సృష్టిస్తాం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని చెప్పినటువంటి మాటలకు ఏమాత్రం ప్రతిభింబించే బడ్జెట్ కాదన్నారు. అన్నివర్గాల ప్రజలను కూడా నిరుత్సాహ పర్చేలా బడ్జెట్ ఉందని, 45 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే నారా చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని కలలుగనే ఆయన అభిమా నులు సైతం బడ్జెట్‌ను చూసి నిరుత్సాహ పడ్డారని స్పష్టమౌతోంది. అమరావతి నిర్మాణం దా ్వరా మార్పుకు, అభివృద్ధికి కేంద్రమని చెప్పుకు నేవారు బడ్జెట్‌లో అమరావతికు న్యాయం చేయలేదన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టికి అవస రమయ్యే పెట్టుబడుల ప్రస్తావన కూడా బడ్జెట్‌లో కేవలం 6వేల కోట్ల రూపా యలుగానే ఉందన్నారు. పెట్టుబడులకు పెద్దపీట లేదని, సంక్షే మం కూడా గాలికి వదిలేశారన్నారు. వై.ఎస్.జగన్ ప్రారంభించిన అమ్మఒడి, రైతు భరో సాకు తిలోదకాలిచ్చారని, పేర్లు మార్పుచేసి అమ లు చేస్తామన్న ఈ పథకా లకు కేటాయింపులు కూడా అరకొరగానే ఉన్నాయన్నారు. పిల్లలందరికీ తల్లికి వందనం కోసం కేవలం 9,800 కోట్లు మాత్రమే కేటాయించారని ఈ రెండు సంవత్సరాలకు 25,300 కోట్లు అవసరమవుతాయన్నారు. నిబంధనలతో కుదించే ప్రయ త్నం చేస్తారని తెలుస్తోంది. రైతులకు కేంద్రంతో ఇచ్చే అన్నదాత సుఖీభవన 53 లక్షల మందికి 10, 600 కోట్లు అవసరం కాగా 6,300 కోట్లు కేటాయించరాన్నారు. దీపం పథకానికి సంబంధించి కోటి 60 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు కలిగి ఉండగా 95 లక్షలకు కుదిం చారన్నారు. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వయసు లోపు గల ప్రతి మహిళకు కూడా నెలకు 1,500 రూపాయలు ఇస్తామన్నారని దానికి 35వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఒక్కపైసా కేటాయింపులు లేవన్నారు. నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు, ఉపాధి కల్పనకు ప్రస్తావన లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి సరైన ప్రస్తావన లేదన్నారు. సంపద సృష్టిస్తామని అప్పుల వైపే పయణం జరుగుతోందని 7 నెలల్లో 1.35 లక్షల కోట్లు అప్పులు చేసిన ప్రభుత్వం రాబోయే రోజుల్లో మరో 80వేల కోట్లు అప్పులకై ప్రతిపాదించినట్లు బడ్జెట్ ఉందని వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు.

## రాష్ట్ర వార్షిక బడ్జెట్ నిరాశజనకం..!
### - ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు..నిరుద్యోగ భృతి జాడే లేదు - మరోసారి అంకెల గారడితో కూమిటీ ప్రభుత్వం మోసం చేస్తోంది - ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి



వై.శివరామిరెడ్డి

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ నిరాశజకనంగా ఉందని బడ్జెట్‌లో పేద, బడుగు, బలహీన వర్గాలకు, రైతులకు, మహిళలకు కూటమి ప్రభుత్వం మోసం చేసిందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి వాపోయారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం వార్షిక కేటాయింపులపై శు క్రవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గత బడ్జెట్‌లో కూడా కూటమి ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందని ఈ బడ్జెట్ కూడా అదే తరహాలోనే ఉందని విమర్శించారు. నమ్మి ఓట్లు వేస్తే ఇంత దారుణంగా మోసం చేస్తారా అని ధ్వజమెత్తారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కంటే డబుల్ ఇస్తామని ఎన్నికల్లో నమ్మించి అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబునాయుడు పేద, బడుగు, బలహీనవర్గాలను, ముఖ్యంగా రైతులు, మహిళలను నిలువునా మోసం చేసున్నారన్నారు. మహిళా శక్తికి నిధులు కేటాయించామని హోం మంత్రి గత బడ్జెట్‌లో చెప్పారని నెలకు 1,500 రూపాయలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదని, నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవని, ఉచిత బస్సు ఊసే లేదని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి దుయ్యబట్టారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించారని ప్రస్తుత కేటాయింపులు ఏమాత్రం సరిపోవని తప్పుబట్టారు. 50 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు పెన్షన్ మంజూరు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీను కూటమి ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందని అందుకు సంబంధించిన కేటాయింపులు బడ్జెట్‌లో పొందుపర్చకపోవడమే ఇందకు నిదర్శమన్నారు. వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి సీయంగా ఉండి ఉంటే ఇప్పటికే అమ్మఒడి డబ్బులు అందేవని, రైతు భరోసా సాయం చేసేవారన్నారు. ఈ బడ్జెట్‌లో రైతు భరోసాకు కంటి తుడుపు చర్యగా నిధులు కేటా యించారని విమర్శించారు. దీంపం పథకాన్ని 90 లక్షల మందికే కుదించారని, సున్నా వడ్డీకి నిధులే లేదన్నారు. ధరల స్థిరీకరణ నిధికి 300 కోట్లు మాత్రమే ఇచ్చారని ఇవి ఏమాత్రం సరిపోవన్నారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారని, మంత్రి లోకేష్ తన తండ్రి చంద్రబాబును పొగడటానికే శ్రద్ధ చూపారని, పవన్ కళ్యాణ్ కోప్పడుతారని ఆయన పేరును ఒకసారి ప్రస్తావించారని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఎద్దేవా చేశారు.

## బాలయ్య పిఎ గా వీరయ్య - స్పెషల్ జీవో జారీ



వీరయ్య

హిందూపురం ఫిబ్రవరి 28 ప్రభాతవా ర్త

హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శిగా వి. వీరయ్యను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీవో శుక్రవారం విడుదల చేసింది. గ్రూప్ వన్ అధికారి అధికారి అయిన వీరయ్య ప్రస్తుతం సెక్రటేరియట్లో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్లో ఏవో గా పని చేస్తున్నారు. బాలయ్య పిఏగా 201719 వరకు పనిచేసిన వీరయ్య సమర్థవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్నారు. హిందూపురం నియోజక వర్గంలో అభివృద్ధి పనులు వేగిరం చేయడం, సెక్రటేరియట్ నుంచి నిధుల విడుదల కోసం దగ్గరుండి ఫాలో అప్ చేసేందుకు బాలయ్య స్వయంగా వీరయ్య ను నియామకం చేయించినట్లు తెలిసింది. ఒక ఎమ్మెల్యే కి పిపగా ఆ నియోజకవర్గంలో పనిచేసే ఉద్యోగిని కలెక్టర్ నియమిస్తారు. అయితే గెజిటెడ్ హోదాలో ఉన్న గ్రూప్ వన్ అధికారి నియామకం కోసం బాలయ్య విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పెషల్ జీవోను విడుదల చేయించారు. శుక్రవారం అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా మర్యా దపూర్వకంగా ఎమ్మెల్యే బాలయ్యను వీరయ్య కలిసినట్టు తెలిసింది. కొద్దిరోజుల్లో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అంగరంగ వైభోగంగా శ్రీ మద్దానేశ్వరస్వామి రథోత్సవం..
### - రథోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు



ప్రత్యేక అలంకరణలో ఉన్న మద్ధానేశ్వరుడు



పల్లకిని మోస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని 74ఉడేగోళం గ్రామసమీపంలో వెలసిన శ్రీ మద్దానేశ్వరస్వామి 81వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభోగంగా, కన్నులకు కనువిందుగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉన్న స్వామివారికి ఉదయాన్నే సుప్రభాతసేవ, గంగపూజ, పంచామృ తాబిషేకం, వస్త్ర అలంకరణ, పుష్పఅలంకరణ, మహా మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం స్వామివారి పల్లకిని ప్రత్యేక పుష్పాలతో సర్వసుందరంగా అలంకరించి స్వామివారి మూలవిరాట్‌ను ఆలయం వద్ద నుండి బ్రహ్మరథం వరకు పల్లకిని ఊరేగింపుగా తీసుకువ చ్చారు. ప్రత్యేక వస్త్ర, పుష్పాలతో అంకరించి బ్రహ్మరథోత్సవంపై స్వామి వారిని ఉంచి ఆలయం వద్ద నుండి పాదల కట్టవరకు స్వామివారి రథోత్స వాన్ని లాగారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయ కుడు కాపు రామచంద్రారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గౌని ఉపేంద్రారెడ్డి తదితరులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి వారు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. రథోత్సవ సందర్భం గా భక్తు లు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా సీఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు వన్నూరుస్వామి, శ్రీని వాసు లు, మల్లికార్జున, కల్యం సురేష్, అప్పాజి, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో జిల్లా సాగునీటి వనరులకు నిధులు పెంచాలి
### ప్రజలపై భారాలు వేయకూడదు

అనంతపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బడ్జెట్లో రూ. 3.22 లక్షల కోట్ల అంచనాతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో జిల్లా సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి రాంభూపాల్ డిమాండ్ చేశారు. జిల్లా సాగునీటి కోసం గత సంవత్సరం రూ. 2,014.24 కోట్లు కేటాయించి రూ.1,765 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గత ప్రభుత్వం కంటే ఇది మెరుగైనప్పటికీ జిల్లా అవసరాలకు తగ్గట్టుగా ఖర్చులు లేవన్నారు. ఈ సంవత్సరం రూ.3,446 కోట్లు కేటాయించినప్పటికీ ఇందులో హంద్రీనీవా విద్యుత్ బిల్లులకే దాదాపు వెయ్యి కోట్లు ఖర్చవుతుంది. అలాగే ఉద్యోగుల వేతనాలకు కొంత మొత్తం పోగా, ప్రాజెక్టుల కోసం మిగిలేది అతితక్కువే అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, ప్రజలపై భారాలు వేసే విధంగా ఉందన్నారు. లక్ష కోట్లు అదనంగా అప్పు తేవాలని నిర్ణయించడం రాష్ట్రాన్ని మరింతగా అప్పుల్లో ముంచడమేనన్నారు. ఇది ప్రజలపై భారాలు పెంచుతుంది లేదా అనుకున్న ఆదాయం రాలేదంటూ పథకాలకు కోతపెట్టే ప్రమాదముంది. అన్ని పథకాలకు కేటాయింపులు చూపడం కోసం ఆచరణాత్మకం కాని ప్రతిపాదనలు చేసినట్లు అనిపిస్తోంది. ప్రజలకు భారంగా మారిన విద్యుత్ ట్రూఅప్ ఛార్జీల తగ్గింపు గురించి మాట్లాడకపోవడం సరికాదన్నారు. తల్లికి వందనం కేటాయింపులు తగ్గాయి. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి పథకాలకు కేటాయింపులు చూపినా టిడిపి కూటమి మేనిఫెస్టోలో పేర్కొన్న యువతకు నిరుద్యోగ భృతి గురించి మాట మాత్రం ప్రస్తావించకపోవడం అన్యాయం.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు శుభాకాంక్షలు
### ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.



మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు, ఈ రోజు ఇంటర్మీడియట్ పరీక్షల కోసం హాజరయ్యే విద్యార్థులకు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి నిరంతరం కష్టపడుతూ, తమ శ్రమతో ఈ పరీక్షల వరకు చేరుకోవడం ఎంతో గొప్ప విషయం అని, ఈ పరీక్షలు తమ భవిష్యత్తుకు దారితీసే ఒక పెద్ద అడుగు అని మంత్రి పేర్కొన్నారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం మాత్రమే కాదు, వారి ఆత్మ విశ్వాసాన్ని పెంచుకొని, లక్ష్యాలను సాధించాలని మంత్రి పేర్కొన్నారు. పరీక్షల్లో ప్రశాంతత అవసరం పరీక్షల ముందు, ఆరోగ్యంగా, శారీరకంగా మరియు మానసికంగా బలంగా ఉండడంలో కొంత శ్రద్ధ చూపాలని మంత్రి విద్యార్థులకు సలహా ఇచ్చారు. మంచి ఆహారం, విశ్రాంతి మరియు సమయం పట్ల జాగ్రత్త ఉండడం వలన, మీరు పరీక్షలలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. విద్యార్థుల విజయానికి ప్రభుత్వం కూడా విద్యా రంగంలో మరింత మెరుగైన వనరులు అందజేస్తూ, విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పి స్తున్నదని, వారు తమ ఉత్తమ సామ ర్థ్యాన్ని ప్రదర్శించాలని మంత్రి పేర్కొన్నారు. ఈ పరీక్షలు సృష్టించే అవకాశాలను సక్రమంగా ఉపయో గించుకుని, జీవితంలో లక్ష్యాలను సాధిం చడ మే విద్యార్థులకు అసలు విజయం అని మంత్రి చెప్పారు. "మీరు ప్రయత్నంలో విజయం సాధి స్తారని నా ఆశీస్సులు మీతో ఉంటాయి ఖీ అని మంత్రిగారు పేర్కొన్నారు.

## మూత్రాశయ క్యాన్సర్ రోగికి సీఎం సహాయ నిధి నుండి రూ. 8 లక్షలు మంజూరు చేయించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు పత్రాన్ని అందజేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్..

ధర్మవరం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త

మూత్రాశయ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న జి. మాల్యాద్రి చికిత్స కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.8.00 లక్షలు మంజూరు చేయించారు. ప్రకాశం జిల్లా,వెలిగండ్ల మండలం, కోటళ్లపల్లి గ్రామం కు చెందిన జి. మాల్యాద్రి మూత్రాశయ క్యాన్సర్ సమస్యతో బాధపడుతు ఒడేవరు. వైద్యుల సలహ మేరకు మూత్రాశయ క్యాన్సర్ ఆపరేషన్ చేయించాల్సి ఉండగా దానికోసం తగినంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని చికిత్స కోసం సాయం చేయాల్సిందిగా మాల్యాద్రి కుటుంబ సభ్యులు కోరారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాల్యాద్రి మూత్రాశయ క్యాన్సర్ ఆపరేషన్ కోసం మంత్రిగారు సహాయ నిధి నుండి వెంటనే రూ. 8 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దీనికి సంబంధించిన లెటర్ ఆఫ్ క్రెడిట్‌ను విజయవాడ కార్యాలయంలో మంత్రిగారు కుటుంబ సభ్యుల కు అందజేశారు. మంత్రిగారు మాట్లాడుతూ మాల్యాద్రి శస్త్ర చికిత్సకు కావాల్సిన సహాయం తో పాటు మెరుగైన వైద్య సౌకర్యాలను అందించాల్సిం దిగా ఆసుపత్రి వారికి ఆదేశిం చడం జరిగిందని, అలాగే మాల్యాద్రి శస్త్ర చికిత్స విజయవంతమై త్వరగా కోలు కోవాలని ఆకాంక్షిస్తున్నానని తెలియజేశారు.

## కాలభైరవస్వామి ఆలయంలో భక్తి శ్రద్ధలతో అమావాస్య పూజలు
### మాఘమాసం ముగింపు సందర్భంగా భైరవునికి అభిషేకాలు - పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు.. ఘనంగా కూష్మాండ దీపోత్సవం

అనంతపురం, ఫిబ్రవరి 28, (ప్రభాతవార్త)

ధర్మవరం పట్టణంలోని లక్ష్మీ చక్రవర్తి థియేటర్ ఎదురుగా ఉన్న కాలభైరవస్వామి ఆలయంలో అమావాస్య, కంకణదారణ, మాఘమాస ముగింపు పూజలు ఘనంగా జరిగాయి. శివరాత్రి తరువాత అమావాస్య రావడం, మాఘమాసం ముగింపు నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. అమావాస్య గడియల్లో ఆలయంలో పూజారి ధనుంజయ్ ఆచారి దోష నివారణ పూజలు చేశారు.

స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్వామి ఉత్సవ మూర్తికి భక్తులచే అభిషేకాలు చేయించారు. ప్రదోష కాలం, అమావాస్య గడియల్లో కూష్మాండ దీపోత్సవాన్ని ప్రారంభించారు. పట్టణంతో పాటు పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి.. దీపోత్సవంలో పాల్గొన్నారు. భైరవుని ఎదుట గుమ్మడికాయ పై దీపాలు వెలిగించారు. పూజల అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమం చేపట్టారు. స్వామి ఎదుట ఉంచి పూజించిన బూడిద గుమ్మడి కాయలు ఇంటికి, కొబ్బరి కాయలు ఇంటి లోపల కడితే నర దిష్టి, ఇతర దిష్టి దోషాలు తొలగి.. అంతా మంచి జరుగుతుందని భక్తుల విశ్వాసం. అనం తరం కంకణదారణ కార్యక్రమం కూడా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు...

## దేశాభివృద్ధిలో సైన్స్ పాత్ర కీలకం
### - ఎస్కేయూ రెక్టార్ ప్రొ.జి.వెంకటనాయుడు



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్



నృత్యం చేస్తున్న విద్యార్థులు

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

దేశ అభివృద్ధిలో శాస్త్రీయ దృక్పథంతో కూడని సైన్స్ పాత్ర చాలా కీలకమని ఎస్కేయూ రెక్టార్ ప్రొఫెసర్ జి.వెంకట నాయుడు తెలియజేశారు. జనవిజ్ఞాన వేదిక నగర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం, జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సమ తాగ్రం వద్ద గల రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్‌లో శాస్త్రీయ దృక్పథం విద్యార్థులలో అవగాహన అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతం త్ర ం వచ్చిన ప్రారంభంలో జనాభాకు సరిపడా ఆహార ధాన్యాలు ఉండేవి కాదని శాస్త్ర వేత్త స్వామినాథన్ కృషి ఫలితంగా నేడు ఆహార ధాన్యాలు సమృద్ధిగా ఉన్నాయని ఆయన కృషి ని కొనియాడారు.

మానవుని మనుగడ శాంతియుతంగా ఆనందంగా కొన సాగాలంటే సైన్స్‌కు అధిక ప్రాధా న్యత తప్పనిసరి అని ఆయన అన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులంతా భవిష్యత్తులో గొప్ప శాస్త్ర వేత్తలై దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. ప్రధాన వక్త, మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్ మాట్లాడుతూ.. భారతదేశంలోనే కాక ఆసియా ఖండంలోనే భౌతిక శాస్త్రంలో మొట్టమొదటి నోబెల్ ప్రైజ్ పొందిన సర్ సివి రామన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని భవిష్యత్తులో మీరంతా గొప్ప శాస్త్ర వేత్తలుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాకే భాస్కర్, డాక్టర్ పి.ప్రసూన, జెవివి సీనియర్ నాయకులు, రాజమోహన్, శ్రీనివాసులు, గాంగే నాయక్, నారాయణప్ప, నగర కమిటీ సభ్యులు రాంరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్‌రెడ్డి, లక్ష్మినారాయణ, జంగం శ్రీనివాసులు, ప్రసాద్, రఘు, స్కూల్‌కరస్పాండెంట్, ఎం.శ్రీదేవి, ప్రిన్సిపాల్, జయచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం
### - వాహనాల వితరణపై జె.సి కుటుంబానికి కృతజ్ఞతలు - నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే పశువుల యజమానులకు జరిమానాలు - నీటి ఎద్దడి, అండర్ డ్రైనేజీ నిర్వహణకు ప్రాధాన్యత



. కౌన్సిల్ మీట్ నిర్వహిస్తున్న దృశ్యం



హాజరైన కౌన్సిలర్లు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. 28వవార్డు కౌన్సిలర్ రాగేజ్యోతి అధ్యక్షతన కౌన్సిల్ మీట్ నిర్వహించారు. ఇందులో భాగంగా అజెండాలోని 41 అంశాలు, అత్యవసర సమావేశంలోని 7 అంశాలను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఇటీవల ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రి మున్సిపల్ కార్యాలయానికి వితరణగా నాలుగు ఎలక్ట్రికల్ బైకులు, ఒక టాటా ఏస్ వాహనాలు మున్సిపల్ కార్యాలయం పేరిట నమోదు చేయడం అంశంపై కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ జె.సి కుటుంబం పర్యావరణ పరిశుభ్రతను దృష్టిలో వుంచుకుని ఎలక్ట్రికల్ వాహనాలు ఏర్పాటు చేయడం వారి దూర దృష్టికి అభివృద్ధికి వారి ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు.

పట్టణ పరిధిలోని ఆవుల యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆవులను రోడ్లపైకి వదిలేస్తున్న నేపథ్యంలో ఆహారం దొరకక బహిరంగ ప్రదేశాల్లోని వ్యర్థాలను ప్లాస్టిక్ పదార్థాలు తిని మృత్యువాత పడుతున్నాయని మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ ఆవేదనకు గుర య్యారు. వీటిని దృష్టిలో వుంచుకుని యజ మానులు నిర్లక్ష్యంగా వ్యవహరి ంచకుండా వాటి సంరక్షణ కొనసాగించేలా చర్యల్లో భాగంగా మొదటి రెండవ విడత జరిమానాలు విధిస్తూ మూడవ విడత ఆవులను గోశాలకు తరలి ంచేలా తీర్మానించారు.గత అనుభవాలను దృష్టిలో వుంచుకుని పట్టణ ప్రజ లకు భవిష్యత్తులో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టారు. ఇందులో భాగ ంగా గండికోట రిజర్వాయర్, పెన్నానది నుండి 10 హెచ్‌పి, 15, 25, 40 హెచ్‌పి మోటర్లను నాలుగు పంపింగ్ స్టేషన్ నీటి సరఫరా ప్యానెల్ బోర్డు, ఇతర పరికరాల కొనుగోలు చేసేందుకు ఆమోదించారు. తాడిపత్రి పట్టణంలో ఆర్‌ఒ ప్లాంట్‌ను ప్రారంభించి ఐదు సంవత్సరాలు అయినందున పాడైపోయిన మోటర్ల స్థానంలో కొత్త మోటర్లు పరికరాలు ఏర్పాటు చేయడంపై ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ, వైకాపా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణల సేవలు అభినందనీయం
### నగర మేయర్ మహమ్మద్ వసీం



మాట్లాడుతున్న మేయర్ వసీం

అనంతపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణలు అందించిన సేవలు అభినందనీయమని మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు.నగర పాలక సంస్థ ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణల పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంత సాహిత్య,కోగటం విజయ భాస్కర్ రెడ్డిలతో కలసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదని అయితే వారి విధినిర్వహణలో వారు చేసిన సేవలే చిరస్థాయిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో ఎస్ఈ భాస్కర్ రావు,ఈఈ రాధా కృష్ణ లు అందించిన సహకారం మరువలేనిదన్నారు.వారి శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమ ంలో కార్పొరేటర్. కమల్ భూషణ్, డిప్యూటీ కమిషనర్ వెంకటేశ్వర్లు, నెల్లూరు కార్పొరేషన్ పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మోహన్ ,ఈఈ షాకిర్ హుస్సేన్, డిఈ నరసింహులు,ఆర్ఓ విజయ్ కుమార్ ,అకౌంటెంట్ దేవ శంకర్ తదితరులు పాల్గొన్నారు.